సాక్షి
ఆదివారం । 13 । జూలై । 2025





మేయర్ గద్వాల విజయలక్ష్మిని బర్తరఫ్ చేయాలి

బన్సీలాల్‌పేట్: మేయర్ గద్వాల విజయలక్ష్మిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. బన్సీలాల్‌పేట్ జబ్బార్ కాంప్లెక్స్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల మధ్య సనత్‌నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లజెండాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల ప్రభాకర్ అధ్వర్యంలో ఆందోళన చేశారు. డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ కులదురహంకారంతో మేయర్ ఎమ్మార్పీఎస్ ఖైరతాబాద్ ఎన్‌బీటీ నగర్‌లో ఎమ్మార్పీఎస్ దిమ్మెను కూల్చివేయించి నాయకులపై అక్రమ పోలీసు కేసులను బనాయించారని ఆరోపించారు.

ప్రజావసరాలు సమకూర్చడమే మొదటి ప్రాధాన్యత

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్.

సనత్‌నగర్: ప్రజావసరాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బేగంపేటలోని ఎయిర్‌లైన్స్ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. టి.మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి, శేఖర్, ఆకుల హరికృష్ణ, ఆరీఫ్, మొహిన్, నాని, నాగరాజుగౌడ్, కాలనీ ప్రతినిధులు నగేష్, గోపాల్, రాజేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ హాస్టల్‌కు మరమ్మతులు చేయించండి

సికింద్రాబాద్: గాంధీ నర్సింగ్ కాలేజీకి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు శనివారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడలో కొనసాగుతున్న నర్సింగ్ కళాశాల, హాస్టల్ పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ సమస్య తీవ్రంగా ఉందని, ఏళ్లుగా ఆ సమస్య వల్ల ఇబ్బందులు పడుతూ, పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని పిర్యాదు చేశారు.

రసాభాసగా బోనాల చెక్కుల పంపిణీ

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో బోనాల జాతర చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం రసాభాసగా ముగిసింది. సీతాఫల్‌మండిలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి హాజరయ్యారు. వీరి రాకకు ముందే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్‌కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, కంది శైలజ, లింగాని ప్రసన్నలక్ష్మి నేతృత్వంలో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు ప్రొటోకాల్, ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో వాగ్వివాదాలకు దిగారు. పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ పది నిమిషాల్లో వేదిక దిగి వెళ్లిపోయారు. ఆ తరువాత జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, నలుగురు కార్పొరేటర్లు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ రామకృష్ణ, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

రాంగోపాల్‌పేట్: మహారాష్ట్ర నుంచి నగరానికి వచ్చి ద్విచక్ర వాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు.. మహారాష్ట్రకు చెందిన బలరాం హన్మంత్ వాడేకర్ (21) రైలులో నగరానికి వచ్చి ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నారు. ఇటీవల గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ద్విచక్ర వాహనం దొంగిలించి తప్పించుకుని తిరుగుతున్నాడు. కేసు నమోదు చేసికున్న పోలీసులు సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా 13 ద్విచక్ర వాహనాలను నిందితుడి ఇంటి దగ్గర నుంచి స్వాధీనం చేసికున్నారు.

ఆర్టీసీ బీసీ ఉద్యోగ సంఘం రీజనల్ అధ్యక్షుడిగా బాల్‌రాజ్‌యాదవ్


బాల్‌రాజ్‌యాదవ్‌ను అభినందిస్తున్న ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు

సికింద్రాబాద్: టీజీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం సికింద్రాబాద్ రీజియన్ గౌరవ అధ్యక్షుడిగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌కు చెందిన నాయకుడు సాదం బాల్‌రాజ్‌యాదవ్ ఎన్నికయ్యారు. తెలంగాణ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమ్మేళనంలో బాల్‌రాజ్‌యాదవ్‌ను రీజియన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆర్టీసీ బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్ ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగ సంఘం నాయకులు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, రేణుక, స్రుజన, రవీందర్, పాండు, పవన్, కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

రైలుకింద పడి గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

సికింద్రాబాద్: సికింద్రాబాద్–లాలాగూడ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని యువకుడు రైలు కింద పడి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి వయసు సుమారు 30 ఏళ్లు ఉంటుందని జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపారు. అతనికి సంబంధించి వివరాలు లభ్యం కాలేదన్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించామన్నారు.

సనత్‌నగర్ పీఎస్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు

సనత్‌నగర్: శివరాంపల్లిలోని నేషనల్ పోలీసు అకాడమీలో శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు శనివారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌ను సందర్శించినన సందర్భంగా శిక్షణ పొందుతున్న ఐపీఎస్‌లకు పీఎస్‌లోని రికార్డులు, కేసు ఫైల్స్‌తో పాటు రిసెప్షన్, సైబర్ క్రైమ్, ఎస్ఐ విధులు, పెట్రోలింగ్ అంశాలను పరిశీలించారు. దీంతోపాటు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా 2003లో దీన్‌దయాళ్‌నగర్ బస్తీలో జరిగిన ఓ హత్య కేసుకు సంబంధించి క్రైమ్ సీన్‌ను శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులకు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు వివరించారు.

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్

లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటకు చెందిన దర్శనం సాయిప్రణవ్ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ మేరకు ఇటీవల బౌరంపేటలో హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో సాయిప్రణవ్ అండర్ 19 విభాగంలో పాల్గొని సత్తా చాటారు. ప్రస్తుతం సాయిప్రణవ్ తార్నాక నారాయణ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల యాజమాన్యం సాయిప్రణవ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించింది.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

■ **Celebrity Driven XUV 300** Black Colour TG 07 KE 7936 Full cash only 13Lakh Rupees. Call me @ 9642197999 [HA-15949]

Real Estate

■ ఆంధ్రాలోని విజయవాడ దగ్గరలో 25 సెంట్ల భూమి 10 లక్షలకే కొనండి! 3 సం.లు తర్వాత రెట్టింపు అమౌంట్ తో మా సంస్థ కొంటుంది. MSR Devolopers. ✆ 8166651999 [SCA25005928]

■ **Invest in FarmHouse Plots** @(6.77L)1bhk Flat (31L)2bhk (49L) Hi-rise Commercial Space (36L) & Solar Pannel(3.75L)Get Life Time Monthly Income. 7659803797 [SCA25006247]

■ **Kukatpally Prime Area 3 BHK** Pent Houses for sale at reasonable price located near Lodha, KPHB. Call- 7660018347 [HA-34881]

COMMERCIAL

■ **Properties at Wellington** Road Marredpally, Property at Durga Vihar Trimulgherry, Nagpur Highway commercial property at Medchal Royal Rajputana Co 9030091652/ 9676031216 [SCA25006243]

FLAT FOR SALE

■ **3 BHK Flat for sale, East** Facing at Reasonable price. @ KPHB colony Near Hitech City Rly station cont- 8686961254 [HA-34880]

■ **Uppal Near Venkateswara** Swamy Temple, 1BHK Flat 500 Sft 3rd Floor East Face, Lift, Car Parking, Wood Work. Ph: 9391154125 [HA-01061]

■ **3 BHK 1480 Sft E/W Facing** Deluxe Pent Houses for Flat Sale at reasonable price located near Lodha, KPHB Colony. Ph: 91829 78658 [HA-34882]

HOUSE FOR SALE

■ **ALWAL, Near Loyola College :** E/F, G+3 (5 BHK Portions) House Sale. 206 Sq yards. Ph: 7981102246 / 9949898068 [SCA25006246]

■ **168 Sq.yds G+1, W/F Independent** House, Ananthaveni nagar, Cricket Ground, Vanasthalipuram, Ph : 9849401891 / 9700515521 / +1 704-615-9893 [HA-3017]

■ **Kompally, Gundla Pochampally** G+2, 4 BHK, 2145 Sft Villa Sale in Gated Community at Oorigatha Grand 3, Rs.10,250/- per Sft. Ph: 9959400079 [HA-01057]

■ **Architect Constructed Ind** House For Sale, 180 Sqyds. West Face. 3400 Sfts. GF. 2Bed Rooms. FF. 3Bed Rooms & Pent House, 9390805530, 6309409952, HMDA layout, Kundanpally, Rampally [SCA25006162]

LAND FOR SALE

■ ఈస్ట్ ఫేసింగ్ **Rs. 7600** గజం 200 గజాలు 60 ఫీట్ల రోడ్డి 2వ ప్లాట్లు అమ్మబడును @ మహేశ్వరం, ఇండ్లకు దగ్గర DTCP ఫైనల్ అప్రూవల్. 9966521191 [SCA25006144]

■ **LAND FOR SALE: 20.4 Acres Land** for Immediate sale.10km from Sri Kala hasthi, on road from Sri Kalahasthi to ChennaiRoad.9444174822,9840037133 [HA-16210]

LEASE / RENT

■ **OPEN Plot at Narsingi, area** 250 Sq.yds for Godown and Warehouse for Rent. Contact/ WhatsApp: 9346509905 [SCA25005656]

PLOT FOR SALE

■ విజయవాడ, అమరావతి రాజధాని, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో CRDA, DTCP ఇళ్ళమధ్యలో ప్లాట్స్ చ।।గ।। 1,975/- నుండి 6,900/- సంప్ర।। 99085 66079 [B-58]

■ **Farm Land Plots** (ఎర్ర చందనం చెట్లు నాటిన) 121 గజాల ప్లాట్లు 2,50,000/- offer Price: 2,00,000/- లకే గొప్ప పెట్టుబడి అవకాశం. ఫ్రీ రిజిస్ట్రేషన్. బుకింగ్ అమౌంట్ 10,000, ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే. Ph: 7207936669 [HA-1608]

RESTAURANT FOR SALE/LEASE
Prime Locations
KONDAPUR & KPHB COLONY
Fully equipped with Kitchen, AC, furniture, interiors & more. Ready to occupy. Ideal for immediate starting of Operations.
Call : 8096666609

■ **ECIL** తుర్కపల్లి దగ్గరలో **DTCP** ప్లాట్స్, గజం : 7500/- బ్యాంక్ లోన్, EMI సౌకర్యం కలదు. LP No. 15172/584/2024/H, 9030181717 [SCA25006062]

■ నారపల్లి, వెంకటాద్రి టౌన్‌షిప్‌లో 200 గ.లు, S/F ప్లాటు అమ్మకానికి కలదు. Full LRS Paid. సంప్ర : 8977524969 [SCA25006125]

■ **413 Sq. yards Near Vegetable** Market, Kazipet. No Mediators. 170 Sq. yards at Venkatadri Nagar, Kazipet Ph: 90004 80382 [MHW 13715]

■ **Kankamamidi: 369 Sq.yds,** West 40ft Road, Ready to Build, Next to Houses, 700m from 200 ft Rd. 11,500/- SYd. 9849647408 [SCA25006233]

■ **Boduppal Telephone Colony** Road. no. 5/F 380Sq.yds North East Corner Full LRS Paid 46k/Yd. Contact: 9100383665 / 8341502777 [HA-01058]

■ **Keesara HMDA Approved** Layout Plots for Sale @ 7500 per Sq.Yd. Contact : 6281697363 [HA-11810]

■ **303 Sqyds Farm Land Plots. 2.5** Guntas. Rs 3.75 Lakhs Launching Offer. Club House, Resorts 100 Acres. Narayankhed. 9059163247 [SCA25005905]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9100329739 [H-800535]

BUSINESS OFFER

■ **Hyderabad based Healthcare** Manufacturing Company is seeking business investors, Proven clientele, Good monthly Returns. 9063573311 [HA-267872]

DISTRIBUTORS

■ కోటి రూ।।లు మొత్తం మెచ్యూరిటీ కోటి రూ।।లు తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ।।లు కొద్దిగా పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీ బ్యాక్ LIC పాలసీలు హెల్త్ పాలసీ, శ్రీరామ్ చిట్స్, ప్రైవేట్ ఫైనాన్స్ కొరకు సంప్ర: 9246521657 [HA-15935]

HEALTH CARE

ALCHOHOL

■ మావద్ద మద్యపానం మానేయడానికి, జాయింట్, సయాటికా పెయిన్స్, గోట్ పెయిన్స్, బరువు పెరగడానికి, తగ్గడానికి, అస్తమాకు మందులు లభించును. ఫోన్ 9100321579 [SCA25006252]

PERSONAL CARE

CHANGE OF NAME

■ **I, Kiran Kumar Reddy, S/o.** P Narsireddy, R/o. H.No.: 2-22/1, Chilmalmailwar, Bomraspet Mandal, Vikarabad I Changed my New Name as Pasham Kiran Kumar Reddy S/o. Pasham Narsi Reddy for All Purpose [SCA25006236]

■ **I, Vikrant Goud Katam S/o.** Somanadri Goud Katam R/o: H.No.1-10-98/34, Dwaraka Das Colony, Begumpet, Hyderabad-16, T.G., Changed my name as Vikrant Goud S/o. Somanadri Goud Katam [SSP25000073]

OLD AGE HOME

■ ఆదరణ ఓల్డేజ్ హోం, యాప్రాల్: వృద్ధులకు, బెడ్స్ పేషెంట్స్‌కి 24గం।। సర్వీస్ చేయబడును. యాప్రాల్, Hyd. ఫోన్. 9347210490, 7093752628 [SCA25006244]

■ ఒమేగా హోంకేర్ ఇంటి / వంటపనికి వృద్ధులను పేషెంట్లను చిన్న పిల్లలను 24 గం.లు చూసుకొనుటకు మీ ఇంటికి కేర్ టేకర్స్‌ను పంపబడును. Hyd. ఫోన్ 9963114535 [SCA25006197]

■ సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు, మంచాన ఉన్న వారికి 24 గం.లు నర్సులు, ఆయాలతో హోం& హోంనర్సింగ్, అటెండర్ సర్వీస్ కలదు. (శర్మ) 7901456214 [SCA25005993]

■ వృద్ధులు, NRI'S లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & చీర్యాల్. మీల్స్ భోజన వసతి. 7981467036, 939103 9990, 6281125552 [H-783379]

■ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్/ హోమ్ కేర్ సర్వీస్ 24 గం।।, 12 గం।। వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి & వంట పనికి మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పులను పంపించ గలము. సంప్ర।। 8977263124, 9100116067. [WA-6728]

LOST

■ **I, Jaladi Bhagyamma D/o Maddu** Janardhan Rao, W/o. Jaladi Mantaiah H. No. 26, Rd No.1, KRR Hills, Meerpet, R.R. While Shifting house, lost my original document in transit Document No: 15417/2007 if anybody found Ph: 9000317799 [HA-16221]

■ **I, VUPPALA SUGUNA DEVI,** W/o. LATE. VUPPALA VENKAT RAO, R/o: H.No: 16-8-238/7, Ashraf Nagar, Malakpet, HYD-T.S., while I am travelling Ashraf Nagar to Nalgonda X Road on 04.07.2025, I lost my Original Settlement Deed bearing Document No: 1109/1971. which was registered in the office of S.R.O. at HYD, EAST. if found call 99899 66633. [SSP25000071]

Wanted

■ **10th / Inter** ఆపై చదివిన, చురుకయిన 35 సం।।లోపు స్త్రీ అభ్యర్థిని పర్సనల్ సెక్రటరీగా కావలెను. ఫోన్: 9985187777 [SCA25006242]

■ **HYD** ప్రముఖ రియల్‌స్టేట్ కంపెనీ నందు అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు లేడీ టెలికాలర్స్, టీం లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. కమీషన్ ఇవ్వబడును. 7287940345 [G-80]

■ లేడీ సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్ కీపింగ్ స్టాఫ్ నానక్‌రామ్ గూడ, కూకట్‌పల్లి ఏరియాలకు కావలెను. సంప్ర।। 9908540044, 7675830044 [SCA25006190]

■ పెస్ట్ కంట్రోల్ & వాటర్ ప్రూఫింగ్‌లో పనిచేయుటకు బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. జీతం: 18000-30,000/- సంప్ర: 9347655066 [SCA25005758]

■ ఇంటి వద్దనే ఉంటూ M/F మార్కెటింగ్ చేస్తూ నెలకు లక్ష రూపాయలు సంపాదించుకొనే అవకాశం. 5 Lakhs on ఫామ్ ల్యాండ్ After 12 Yrs రిటర్న్స్ 50 Lakhs ఫోన్ 9154326219 [HA-15943]

■ జూబ్లీహిల్స్, మాదాపూర్ ఏరియాలలో పనిచేయుటకు అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ స్త్రీ/పురుషులు కావలెను. Ph: 9177155066, 7075906661 [HA-1414]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No.1) నాగోల్, Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవ వంట/ఇంటిపని బేబికేర్‌కై M/F వర్కర్స్ కా।। భో+వ+జీ: 16-18 వేలు. ఏజెంట్లకు 5వేలు కమిషన్. ఫోన్: 9705297788, 9515119430 [SCA25006207]

■ **LIC**లో ఏజెంట్లుగా చేయుటకు అభ్యర్థులు కావలెను. పురుషులు/ స్త్రీలకు స్టైఫండ్ 7000+కమీషన్ ఇవ్వబడును. 8328379676, 7207414243 [SCA25005917]

■ ప్రముఖ కం.లో సె.గార్డ్స్ **18K**, సూ.వైజర్, జీ : 25K, ECIL, వ: 40 సం।। లోపు, Exp. 2 సం।।పై, 8hrs, 26 రో. 8686512852/9666249852 [SCA25006147]

■ వంట, ఇంటిపని పిల్లలను పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్ టేకర్స్ పంపబడును. ఫోన్: 6309807798, 9121099519 స్త్రీ/పు వర్కర్స్ కావలెను. [SCA25005958]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో **DTCP** & ఫామ్ ల్యాండ్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం, ఉత్సాహం గల టీం లీడర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం & కమీషన్ ఇవ్వబడును. ఫోన్.9014409667 [SCA25006024]

■ ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు మేల్ అడ్మిన్ ఇన్‌ఛార్జ్ కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ, Age limit : 25-40 సంవత్సరములు పనిచేయు ప్రదేశం: అమీర్‌పేట, హైదరాబాద్ సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 8555891565 [G-6093]

■ **Anchors Reporters Editors** DTP Operators Video Editors Experience or Fresh: Voice of Telangana youtube Channel. Ph: 9490440178 [SCA25006254]

■ **Job Mela urjent requirement** out of country ABU DHABI at 14, 15, 16.A/C technician, Plumber, Electritian, Housekeep. Laber. Madhapur. Ph: 7075267766 [SCA25006174]

■ **Lady Office Incharge : Inter +,** P/F, 8 to 15,000/-, Sri Lakshmi Industries @ near Malakpet TV Tower. Ph: 8712377772 [HA-01067]

■ **RUDRA SREE: M/F, VRS/RTD,** NRI, Employee, Self-employed, then work (P/F) as a Manager and earn upto 90,000/- Per Month. Ph:9705133104 [HA-15993]

■ **Waves water purifier co. Req.** Male sales executives, service technicians & lady Telecallers. Ph: 6281547216 / 9502536969 [HA-16222]

■ **Gayatri Associates. Wanted** female Banking, Telecallers. Salary + incentives 9848267581. Ramanthapur & Amberpet. [HA-292]

■ **Wanted Drivers Minimum 3Yrs** Experience, Age 30-40, Work at IT Companies, Hyd. Good Salary. Call: 9100777768 [HA-15969]

■ **A Reputed FMCG Company** Required 10 No's Sales Executives for Shop-to-Shop Sales. Fresher's Exp. M/F Good Salary, Incenctives. Ph : 8499062222 [HA-075]

■ **Wanted IT Asst Manager,** Business Development Managers, Internal Auditors, HR Manager with Hospital Exp. OT Staff, Accountant, Front Officer Executives (Male), Asst. Security Officer, Lift Boys, PRO's CCTV Surveillance Manager for a reputed Hospital in Warangal. Cont: 7337222330, 9347483888. [WA-42]

■ **Wanted Auto Driver Cum Delivery** Boy 5 nos Salary 15K+ Accommodation and food, Sales Executives 5 nos 18K+ Accommodation and food for FMCG Company at Jalpally Preference will be given for scooter owners Hyderabad. Ph: 8367676262, 9885624923, 8978662887 [HA-5441]

■ **Wanted Male Marketing Staff, Class** Room Incharges and Receptionists, Qualification Any Degree, Age Limit: 25 to 45 years, Salary: 12000/- to 20000/-. Working Location: Master Minds College, Dilshuknagar, L.B.Nagar, Hyderabad, Contact: 9248733362, 9248733346 [G-6081]

FACULTY TEACHERS

■ **English, Social Studies, &** primary Teachers, Lady Clerks @HYD CENTRAL SCHOOL, BKGUDA (SR NGR)9052755338 [SCA25006241]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

"M/s. స్పెక్ట్రా ఇండియా ఎకో ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్" పై బహిరంగ హెచ్చరిక ప్రకటన

(ప్రజా ప్రయోజనం దృష్ట్యా జారీ చేయబడినది)

మా క్లయింట్లు M/s. షాద్‌నగర్ డెవలపర్స్ మరియు M/s. ACM ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణవారు

* "స్పెక్ట్రా హైవే సిటీ", నార్కెట్‌పల్లి, నల్గొండ జిల్లా మరియు
* రంగారెడ్డి జిల్లా, చటాన్‌పల్లి వద్ద గల భూమి / ప్లాట్ వెంచర్స్‌కు

సంబంధించి M/s. స్పెక్ట్రా ఇండియా ఎకో ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై **కోట్లాది మొత్తం కొరకు వివిధ లీగల్ ఫోరమ్‌ల సమక్షంలో రికవరీ ప్రొసీడింగ్స్ దాఖలు చేస్తున్నారు** మరియు క్రిమినల్ ప్రొసీడింగ్స్ (మోసం చేయుట, విశ్వాసభంగ నేరం మరియు వంచన మొ।।వి) కూడా ప్రారంభిస్తున్నారు.

మా క్లయింట్లు పైన తెలిపిన సదరు కంపెనీపై **వాటి చర మరియు స్థిర ఆస్తుల అటాచ్‌మెంట్‌తో** సహా చట్ట ప్రకారం అన్ని తగిన పరిహారాలు మరియు పరిష్కారాలు కోరుతున్నారు :

1. ఇంప్లీడింగ్ లీగల్ బ్లిట్జ్ :

- స్పెక్ట్రా ఇండియా ఎకో ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిథ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. జగన్ మోహన్ మరియు ఇతర డైరెక్టర్లపై బకాయి ఉన్న కోట్లాది మొత్తం కొరకు అధికార పరిధి న్యాయస్థానాల సమక్షంలో త్వరలోనే దావాలు / లేదా ఇతర తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ దాఖలు చేస్తారు.
- ఏక కాలంలో చీటింగ్ **(§420 IPC R/w Sections 318 and 320 of BNS 2023)**, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ **(§406 R/w Section 316 of BNS 2023)**, చీటింగ్ కొరకు ఫోర్జరీ **(§468 R/w Sections 336 & 338 of BNS)** మరియు క్రిమినల్ కాన్స్పిరసీ **(Section 34 & Section 120B IPC R/w Section 3(5) & Section 61 of BNS)** కొరకు క్రిమినల్ ఫిర్యాదులు.
- కంపెనీ, ప్రాతినిథ్యం వహిస్తున్న దాని డైరెక్టర్లపై జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ద్వారా విచారణ చేపట్టుట.

2. విషయాంశంలో గల ప్రాజెక్టులు :

- నార్కెట్‌పల్లి (నల్గొండ జిల్లా) వద్ద గల "స్పెక్ట్రా హైవే సిటీ"
- చటాన్‌పల్లి (రంగారెడ్డి జిల్లా) వద్ద గల ప్లాట్ వెంచర్స్

3. తీవ్రమైన ఆరోపణలు (చట్ట ప్రకారం న్యాయస్థానాలు మరియు చట్టబద్ధమైన రెగ్యులేటరీ అథారిటీల సమక్షంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నవి) :

- ఇన్‌స్టాల్‌మెంట్ స్కీమ్స్ ద్వారా ప్రజల నుండి అడ్వాన్స్ పేమెంట్స్‌గా కోట్లు తీసుకున్న **5 సంవత్సరాల** తరువాత వెంచర్లను ఉద్దేశపూర్వకంగా వదిలిపెట్టుట కొరకు.
- బినామీ మధ్యవర్తులు మరియు ఇతర లభించే మార్గాల ద్వారా **పెట్టుబడిదారుల నిధులను మళ్ళించుట కొరకు.**
- **RERA, HMDA/DTCP, RBI** నియమాలను శిక్షపడుతుందనే భయం లేకుండా ఉల్లంఘించుట.
- పెట్టుబడిదార్లు / భూయజమానులు / కొనుగోలుదార్లను బుజ్జగించేందుకు నకిలీ చెక్కులు మరియు ఫోర్జింగ్ డాక్యుమెంట్లను జారీ చేయుట.

4. ప్రజలకు హెచ్చరిక - మీ నష్టపూచీపై వ్యవహరించండి :

స్పెక్ట్రా ఇండియా ఎకో ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లింక్ అయిన ప్రతీ చదరపు గజం, ప్లాట్ లేదా భూమి ఏ సమయంలోనైనా **ఎటువంటి నోటసు లేకుండా చట్టప్రకారం స్తంభింపచేయబడతాయి.** ఎవరైనా క్రొత్త కొనుగోలుదారులు, రుణదాత లేదా బ్రోకరు **అటాచ్‌మెంట్ ప్రొసీడింగ్స్, క్రిమినల్ దర్యాప్తులు మరియు ఎన్ఫోర్స్ ఇన్వెస్టిగేషన్స్‌లలోకి చేర్చబడే నష్టాలు కలవు.** మిమ్మల్ని స్పష్టంగా హెచ్చరించడమైనది. **"కొనుగోలు చేసినా, అప్పు ఇచ్చినా లేదా పెట్టుబడి పెట్టినా మరియు మీరు ప్రతీ రూపాయి కోల్పోతారు).**

సం/- ఎస్. భాస్కర్ రెడ్డి, అడ్వకేట్
డి.నం. 3-5-1089/1హెచ్, మెట్రో పిల్లర్ నం. 1155 ఎదుట, వైఎంసిఎ, నారాయణగూడ, హైదరాబాద్ - 500 029, ఫోన్ : 9848060997

తేది : 13 జూలై 2025,
ప్రదేశం : హైదరాబాద్

పలుచోట్ల ట్రాఫిక్ మళ్లింపు

రాంగోపాల్‌పేట్/సనత్‌నగర్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీ ఉదయం 12గంటల నుంచి 15వ తేదీ ఉదయం 3గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్లించడంతో పాటు కొన్ని రోడ్లు మూసివేస్తున్నట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. దేవాలయం చుట్టు 2కి.మీ పరిధిలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిషేధించారు. టొబాకోబజార్, హిల్‌స్ట్రీట్ నుంచి మహంకాళి దేవాలయం వైపు రోడ్డు, బాటా చౌరస్తా నుంచి రోచా బజార్ వరకు, జనరల్‌బజార్, ఆదయ్య చౌరస్తాల నుంచి మహంకాళి దేవాలయం వైపు రోడ్లు మూసివేస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని చిలకలగూడ వైపు ఉన్న 10వ నంబర్ ప్లాట్‌ఫాం ప్రవేశ మార్గాన్ని ఉపయోగించుకోవాలి. రాణిగంజ్ చౌరస్తా, గాస్మండి చౌరస్తా, ప్యారడైజ్ చౌరస్తాల్లో వాహనాలను మళ్లిస్తున్నారు.

పార్కింగ్ ప్రదేశాలు ఇవే

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దర్శనం కోస వచ్చే భక్తుల కోసం ట్రాఫిక్ పోలీసులు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. హరిహర కళాభవన్, మహబూబ్ కాలేజ్, ఓల్డ్‌జైల్‌ఖానా, ఇస్లామియా హైస్కూల్, ఆదయ్య మెమోరియల్ స్కూల్, ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం, తాజ్ త్రెస్టార్, బెల్సన్‌తాజ్ హోటల్, సీఎంఆర్ షాపింగ్, వెస్లీ కాలేజ్, నల్లగుట్ట గ్రౌండ్ వద్ద మాల్ వద్ద వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు.

బోనాల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



సనత్‌నగర్: బోనాల ఉత్సవాలు మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి కిందికి వచ్చే బేగంపేట డివిజన్‌లోని అమ్మవారి ఆలయాలకు బోనాల జాతర కోసం మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ప్రకాష్‌నగర్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 22 దేవాలయాలకు గాను మొత్తం రూ.6,06,000 మంజూరు కాగా చెక్కులను ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం..

సనత్‌నగర్: జెక్‌కాలనీలోని పార్థివ్ లంగ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం కల్యాణ్ నగర్ వెంచర్-3 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ నాగరాజు తెలిపారు. మోతీనగర్ జైస్వాల్ హాస్పటల్ ఎదురుగా కళ్యాణ్‌నగర్ వెంచర్-3 వివేకానంద పార్క్‌లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

చిలకలగూడ: కూరగాయల వ్యాపారి అదృశ్యమైన ఘటన చిలకలగూడ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్ఐ జ్ఞానేశ్వర్ తెలిపిన మేరకు.. మెట్టుగూడ ఆలుగడ్డబావికి చెందిన మధుకిషోర్ (48) కూరగాయల వ్యాపారి. ఇటీవల వ్యాపారంలో నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 5న బయటకు వెళ్లిన మధుకిషోర్ తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో భార్య బాలామణి శనివారం పోలీసులను ఆశ్రయించింది.